ఊరంతా నిద్రాదేవి ఒడిలో మునిగిపోయి సేద తీరుతున్న వేళలో పత్రికలోని ప్రకటన మరోసారి చదివింది మహేశ్వరి. అప్పటికి మహేశ్వరి ఆ ప్రకటన చదవటం నూటొక్కసారి. కొన్ని సమస్యలకి, కొన్ని బాధలకి పరిష్కారం చూపే ఆ ప్రకటనని మహేశ్వరి వదలకుండా చదువుతూనే వుంది. వారం రోజుల-నుంచి చదువుతున్న ఆ ప్రకటనకి సంబంధించిన తుది నిర్ణయం ఈ రోజే తీసుకోవాలని నిర్ణయించు-కుంది. అందుకే అర్ధరాత్రి దాటిపోయినా నిద్ర-పోకుండా ఒంటరిగా ఒక్కతే అలా కుర్చీలో కూర్చుని ఆలోచిస్తూనే వుంది. అనారోగ్యంలో వున్న తల్లిని, వయస్సు పెద్దదైపోయిన తండ్రినీ చూశాక తను తీసుకోబోతున్న నిర్ణయం సరి అయినదే ననుకుంది. అలా చేస్తేనైనా కృంగి, కృశించి పోతున్న తల్లి, తండ్రుల మనసుల్లో సంతోషం కలుగుతుందేమో-ననుకుంది. తన ఊహలని, కలలని శిథిలంచేసి, ప్రకటన మరోసారి చదివి, ఆ పత్రిక అడ్రస్ కవరు మీద వ్రాసి బాక్స్ నెంబర్ వేసింది. తన వయసు వ్రాయకుండా వివరాలన్నీ కాగితం మీద వ్రాసి ఆ కాగితం కవరులో పెట్టి అతికించేసింది. అతికించిన కవర్వైపు రెండు క్షణాలు అలాగే చూసింది మహేశ్వరి ఆమె కళ్లల్లోంచి జారిన రెండు కన్నీటి బిందువులు కవరుమీదపడి క్రిందికి జారిపోయాయి. వారం రోజులనుంచి మహేశ్వరి మనసులో రేగుతున్న తుఫాను ఆరోజుతో ఆగిపోయింది. సుడిగుండాల వలయంలో చిక్కుకున్న ఆ చిన్నారి మనసు ఒడ్డుకు చేరుకుంది

ఈ విషయం తెలిస్తే అమ్మా, నాన్నా తనని క్షమించరు. ముఖ్యంగా తల్లి, తండ్రుల కోసమే తానీ పని చేస్తుందని చెబితే వారు నమ్మరు. నమ్మకముగా వారి అసమర్థతకి వార్లో వారే కృంగిపోతారు. కన్నవాళ్ల మీదున్న తన బరువు దించుకోడానికి, వాళ్ల మనసులో తీరని సమస్యగా నిలిచిపోయిన తను, ఇన్నాళ్లకయినా, ఈ విధంగానైనా వాళ్ల సమస్యని పరిష్కారం చేయగులుగుతున్నా నను కుంది.

భగవంతుడా ఎప్పుడూ ఏ పనీ ఎవరికి చెప్పకుండా చేయని నేను ఈనాడు స్వతంత్రించి ఓ నిర్ణయం తీసుకుంటున్నాను. దీనివల్ల నాతల్లి తండ్రుల మనసులకి ఏ బాధా కలిగించకు. ఇక నుంచయినా అమ్మా, నాన్నా తినే ఆ పూట ముద్దల అన్నంలో ఏ ముద్దలోనూ వారికంట కన్నీరు పడకుండా చూడు స్వామి" ఎదురుగా వున్న ఏడుకొండలస్వామి పటానికి రెండు చేతులు జోడించింది మహేశ్వరి. ఆమెకి సరిగ్గా వారం రోజుల క్రితం జరిగిన సంఘటన మదిలో మెదిలింది.

"మహీ- ఓ- మహీ" గట్టిగా పిలుస్తూ చెక్కగేటు తీసుకుని లేడి పిల్లలా గెంతుతూ అణువణువూ ఆనందంలో నాట్యం చేస్తుంటే చేతిలో శుభలేఖ పట్టుకుని, వంటగదిలో నున్న స్నేహితురాలి దగ్గరికి వెళ్లి గట్టిగా కౌగలించుకుని గిర్రున త్రిప్పింది సుకన్య.

సుకన్య చర్యకి ఊపిరాడక ఉక్కిరి బిక్కిరయింది. మహేశ్వరి.

"ఏమిటే, దేనికీ సంతోషం.బలవంతాన తన చుట్టూ బిగించి వున్న సుకన్య చేతులని తీస్తూ అంది.

"మరి.. .. మరో చుట్టూ చూసి మహేశ్వరి మెడలో రెండు చేతులువేసి చెవిలో రహస్యంగా చెప్పి, అంతవరకూ కనిపించ నివ్వకుండా వుంచిన శుభ-లేఖని మహేశ్వరికి చూపించింది.

"అలాగ" సంతోషం అని పంచదార డబ్బాలోని గుప్పెడు పంచదార తీసి స్నేహితురాలి నోట్లో-పోసింది మహేశ్వరి.

"మా సుకన్య త్వరలో పెళ్లి కూతురు కాబోతున్న-దన్నమాట." సిగ్గుపడుతూ తలవంచుకున్న సుకన్య చుబుకాన్ని పట్టి పైకెత్తుతూ అంది మహేశ్వరి.

"సిగ్గుల మొగ్గయి తలవూపింది సుకన్య.

"మహేశ్వరి, సుకన్య స్నేహితురాళ్ళు. వాళ్ల స్నేహం, స్కూళ్లదీ క్లాసుల్లోదికాదు. ఐదు సం.ల క్రితం మహేశ్వరి వుండే ఇంటికి రెండిళ్లవతల ఇంట్లోకి కొత్తగా వచ్చేరు. సత్యనారాయణ లాయరుగారు. వారి పెద్దమ్మాయి సుకన్య. మహేశ్వరి కంటే నాలుగేళ్ళు చిన్నది. చదువు అంటే ఇష్టం లేక ఇంటర్‌లో ఆపేసింది సుకన్య. ఇరవై నాలుగ్గంటలూ చిరునవ్వు చెదరని ముఖంలో, ఏ బాధలూ, బాధ్యతలూ తెలియని అమాయకత్వంలో. ఎప్పుడూ వస పిట్టలా వాగే సుకన్య అంటే ఎంతో ఇష్టం మహేశ్వరికి. మహేశ్వరికి వున్న ఒకేఒక స్నేహితురాలు సుకన్య.

సుకన్య వివాహం అని తెలియగానే మన స్ఫూర్తిగా సంతోషించింది మహేశ్వరి. పీట వాల్చి అలా కూర్చుని అన్ని విషయాలు చెప్పవే అప్పుడు చూసి వెళ్లిన వారేనా" నెలరోజుల క్రితం సుకన్య పెళ్లి చూపులకి వచ్చి వెళ్లిన వారిని గుర్తు చేసు-కుంటూ అంది మహేశ్వరి. "అవునే ఆ సంబంధమే అన్ని విధాలా మీ సంబంధం మాకు నచ్చింది. ముహూర్తాలు పెట్టుకోవచ్చుని వాళ్ళు ఉత్తరం వ్రాశారు. అప్పట్నుంచీ ఇంట్లో ఒకటే హడావుడి. దూరంగా వున్నవాళ్లకి శుభలేఖలు పంపించటం కూడా జరిగిపోయింది. ఇంకో వారం రోజులే వుంది పెళ్లి. నువ్వు తప్పకుండా రావాలి మహీ" పీట మీద కూర్చుని అంది సుకన్య.

"ముద్దుగా, బొద్దుగా ముద్దబంతి పూవులా వున్న సుకన్య నుదుట ముద్దు పెట్టుకుంటూ అలాగే అంది మహేశ్వరి.

"ఎవరమ్మా వచ్చింది" ప్రక్కగదిలోనుంచి నీరసంగా అడిగింది అన్నపూర్ణమ్మ. "తల్లి మాట విని" రావే అమ్మ పిలుస్తుంది" అంటూ సుకన్య చేయి పట్టుకుని తల్లిమంచం దగ్గరికి తీసుకెళ్లింది మహేశ్వరి.

"ఏమ్మా బావున్నావా" ఆప్యాయంగా పలుకరించింది అన్నపూర్ణమ్మ.



ఎవరు చూడని దేవుడు!

పి: ఇందుమతి

"బావున్నానండి."

"అమ్మకి చెప్పవే" మౌనంగా నిలబడ్డ స్నేహితురాలిని మోచేత్తో పొడుస్తూ అంది మహేశ్వరి.

"మరేనండి పిన్నిగారు... మరో సిగ్గుతో చెప్పలేక పోయింది సుకన్య.

"వసపిట్టలా వాగే సుకన్య నోటికి తాళం వేసినట్టుగా, మాట్లాడక పోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది. అన్నపూర్ణమ్మకి.

"ఇప్పుడే ఇలా సిగ్గుపడితే రేపు పెళ్లిపీటల మీద ఎలా కూర్చుంటావే పిచ్చి తల్లీ" అని "అమ్మా సుకన్య పెళ్లంట. శుభలేఖ ఇవ్వడానికి వచ్చింది" తల్లితో అంది మహేశ్వరి.

"అలాగా అమ్మా సంతోషం" నెమ్మదిగా మంచంలోనుంచి లేచి కూర్చుంది అన్నపూర్ణమ్మ సిగ్గు దొంతరలు ముఖంలో దోబూచులాటుతుంటే తలవంచుకుని నిలబడ్డ సుకన్యని చూసి ఇలా సిగ్గుపడే రోజు తన మహీ జీవితంలో ఎప్పుడు వస్తుందా అని ఆలోచిస్తోంది అన్నపూర్ణమ్మ. కొన్ని క్షణాల తర్వాత. ప్రక్కనే వున్న పడక్కుర్చీలో కూర్చుని జానకి రామయ్యగార్కి. అన్నపూర్ణమ్మకి వెళుతున్నానని చెప్పిగేటు వరకూ వెళ్లి గేటు దగ్గరినుంచి "మహీ తప్పకుండా రావాలి సుమా" అని హెచ్చరించి వెళ్లిపోయింది సుకన్య.

"ఏమండీ" కనుమరుగైపోయిన సుకన్యనుంచి దృష్టి మరల్చి జానకీరామయ్యగారిని పిలిచింది అన్నపూర్ణమ్మ.

"ఏమిటి పూర్ణా" తల త్రిప్పి భార్యావైపు చూశారు.

"మన మహీకంటే నాలుగేళ్ళు చిన్నది కదండీ సుకన్య"

"చిన్నదైతేనేం కలవారి బిడ్డ" భార్యా మనసులో బాధని అర్థం చేసుకుని అన్నారు.

"ఏమండీ మన మహీకి మనం చనిపోయేలోపలైనా వివాహం చేయగల మంటారా" అన్నపూర్ణమ్మ గొంతులో ప్రతి ఫలించిన వేదనకి కలత చెందారు జానకీరామయ్యగారు. బాధగా భార్యా వైపు చూశారు. వయసుకంటే ముందే బాధలూ. పరిస్థితులూ. బాధ్యతా వార్ధక్యాన్ని తెచ్చిపెట్టాయి అన్నపూర్ణకి దిగులుతో క్రుంగి, కృశించిన శరీరం. మానసిక వేదనకి పూర్తిగా నెరిసిపోయిన తలా, ముడుతలు పడ్డ ముఖం. ఆ ముఖంలో ఎప్పుడూ కన్పించే దీనత్వం, అన్నింటికీ మించి కూతురి పెళ్లిచేయలేక పోతున్నామనే దిగులూ కొట్టొచ్చినట్లు కన్పడుతోంది.

"తప్పకుండా చేయగలం అన్నపూర్ణా "నువు నిశ్చింతగా వుండు" భార్యాకి ధైర్యం చెప్పారు. భార్యాకి ధైర్యం చెప్పడానికి అలా అన్నాడె కాని. కూతురి పెళ్లి చేయుటమనేది తనకి అసాధ్యం రెండు పూటలా భార్యా. బిడ్డకి కడుపునిండా తిండి పెట్టలేని తను. కట్నాలూ, కానుకలూ పోసి కూతురి పెళ్లి ఎలా చేయగలడు. తన మహీ పెళ్లికోసం అప్పు అడగని



మనిషంటూ ఎవరూ లేరు. అడిగిన ప్రతి ఒక్కరూ తీసుకున్న అప్పు తీర్చగలిగే శక్తి తనకి లేదని ముఖం త్రిప్పేసుకున్నారు ప్రతిక్షణం కుమిలిపోవటం తప్ప తనేమీ చేయగలిగే స్థితిలో లేదు.

"ఇంకెన్నాళ్ళు ఇలా ధైర్యం చెబుతారండి. గుండెలో కొంతంత బరువు పెట్టుకుని నిశ్చింతగా ఎలా వుండగలను' అంది అన్నపూర్ణమ్మ

అన్నపూర్ణమ్మ మాటలని కాదనలేక పోయారు జానకీ రామయ్యగారు.

"ఏమండీ మన ప్రాణాల్ని తీసుకునైనా సరే దాని మెళ్లో తాళి కట్టేవాడెవడైనా ఉంటే తీసుకురండి' "మనసులో బాధని భరించలేక ఆవేశంగా అంది అన్నపూర్ణమ్మ. ఆమె ఆవేశం వెనుక వున్న ఆవేదనని అర్థం చేసుకుని కదిలిపోయారు జానకీ రామయ్య-గారు.

పూర్ణా ఏమిటా మాటలు" అరవై సంవత్సరాలు దాటిన జానకీరామయ్యగారు వణుకుతున్న స్వరంతో కోపంగా గద్దించారు.

"కట్నాలూ, కానుకలూ ఎలాగూ సమర్పించు కోలేం. అందుకే ప్రాణాల నయినా సమర్పించు కుంటామని చెప్పండి' రెండు చేతుల్లో ముఖం దాచుకుంది అన్నపూర్ణమ్మ.

"అన్నపూర్ణా నీకేమైనా పిచ్చి పట్టిందా" జానకీ రామయ్యగారిలో సహనం నశించి పోయింది.

"పిచ్చి పట్టినా బావుండేదండీ హాయిగా అడవులు పట్టుకుని తిరిగేదాన్ని. కన్నకూతురికి పెళ్ళి చేయలేక పోతున్నామని పడే మానసిక క్షోభకంటే అదేం ఎక్కువ కాదు. 'ఏడుస్తూనే అంది. "అమ్మా ఏమిటమ్మా ఈ మాటలు" అంతవరకూ తన గురించే వాళ్ళు పడుతున్న" బాధలకి మౌనంగా మనసులో బాధ పడుతున్న మహేశ్వరి వంటింట్లోంచి బయ-టికి వచ్చింది.

"ఇంకేం చేయాలే తల్లీ నీ జీవితాన్ని కన్నీటి-మయం చేస్తున్నామే కాని. నీ మనసుకి ఏనాడైనా సంతోషాన్ని కలిగించామా చెప్పు తల్లీ. అమ్మా ఇంకా చదువుకోవాలని ఉందంటే చదివించే స్థోమతలేక పదవ తరగతితోటే ఆపేశాం. ఊరి విడిచి ఏదైనా ట్రయినింగ్‌కి వెళ్లాలని వున్నా ఈ ముసలి తల్లి తండ్రులకి దిక్కెవరూ లేరని ఆగిపోయావ్. అందరి తల్లితండ్రుల్లా నీ పెళ్ళిచేసి నిన్ను అత్త-వారింటికి పంపించలేక బాధ పడుతున్న తల్లి తండ్రులని చూసి వాళ్లకో సమస్యగా మారిపోయానే అని బాధపడుతున్నావ్. బాధలూ, కన్నీళ్లే తప్ప నీ జీవితానికీ, మనసుకీ ఏనాడైనా సంతోషం వున్నదా చెప్పు తల్లీ. చెప్పమ్మా. మీ నాన్నగారు చేసిన మాష్టారు ఉద్యోగంలో నీకేమీ మిగల్చలేక పోయారు. నలుగురి కూతుళ్ల పెళ్ళిళ్ళు చేసేసరికి మీ నాన్నగారి ఒంట్లోని రక్తమంతా ఆవిరైపోయింది. మన పరి స్థితి అర్థం చేసుకుని, నీ అందం, గుణం మెచ్చి, మన పరువూ ప్రతిష్ఠా, మంచితనం తెలుసుకుని ఏ ఒక్కడైనా నీ మెడలో తాళి కట్టకపోతాడా అని

"ఎదురుచూడని దేవుడు"

ఇన్నాళ్ళూ ఆశించాను ఆ ఆశ నెరవేరలేదని నాకు తెలిసిపోయిందమ్మా. మాష్టారి కుటుంబమంటే మనుష్యులకే కాక ఆ భగవంతుడి క్కూడా దయ-లేకుండా పోయిందమ్మా. అమ్మా మహా మమ్మల్ని క్షమించమ్మా క్షమించు" ఆయాసం ఎక్కువై పోవటంలో ఆగిపోయింది అన్నపూర్ణమ్మ. నీరసానికి ఆమె శరీరం సన్నగా కంపించింది.

"అమ్మా నీ కెన్నిసార్లు చెప్పాను. నా పెళ్ళి గురించి ఆలోచించవద్దని. నాకు పెళ్లంటే ఇష్టం లేదమ్మా. పెళ్ళి చేసుకోక పోయినా బ్రతక వచ్చమ్మా" బాధగా అంది మహేశ్వరి. పెళ్ళి చేసుకోవాలనే కోరిక మహేశ్వరిలో లేదు.

"తప్పమ్మా తప్పు అలా అనకూడదు. నీ పెళ్ళి చూస్తేనే మా మనసులు శాంతిస్తాయమ్మా అప్పటి వరకూ మాకు మనశ్శాంతి ఉండదు."

'ఏ శభలేఖ వచ్చినా, ఏ పెద్ద మనిషి వచ్చి మంచీ, చెడూ అడిగినా ఇంట్లో ఇలా జరుగటం తినే ఆ కాస్త భోజనం తినకుండా ఆకలి లేదంటూ పస్తు పడు కోవటం అలవాటై పోయింది ఆ ముగ్గురికి

"తన మూలంగా తల్లి తండ్రులు పడుతున్న బాధని చూడలేక ఒక్కొక్కసారి ఆత్మహత్య చేసు కోవాలన్పిస్తుంది. మహేశ్వరికి కాని పెళ్ళి కాబోయే ఆడపిల్ల ఆత్మహత్య చేసుకుందని తెలిస్తే తను ఏ తప్పూ చేయకపోయినా నలుగురూ నాలుగు రకా లుగా కథల్ని ప్రచారం చేస్తారు ఆ కథలు విన్న అమ్మా నాన్నా కూతురి చావుకు తమ అసమర్థతే కారణమని ఆ క్షణంలోనే గుండె పగిలి మరణిస్తారు. తన బ్రతుకే కాకుండా తన మరణం కూడా వారికి మనశ్శాంతిని కలుగజేయదని తెలుసు కుని ఆ ప్రయత్నం విరమించుకుంది మహేశ్వరి. తనకి ఆ కోరిక లేకపోయినా తల్లి తండ్రులకోసం ఎలాగైనా వివాహం చేసుకోవాలనిపించింది మహే శ్వరికి.

తను ఎవరినీ ప్రేమించక పోవటంవల్ల ప్రేమిం చిన వాడు వచ్చి పెళ్ళి చేసుకుంటాడనే ఆశలేదు మహేశ్వరికి.

తామేమీ కట్నాలూ, కానుకలూ ఇచ్చుకోలేక పోవటంవల్ల ఏ పెళ్ళిళ్ల పేరయ్యా తమ ఇంటికి రాదని తెలుసు.

అందుకే ఆ రోజే పత్రికలో వెలువడిన ఓ ప్రకటన మహేశ్వరిని ఎంతగానో ఆకర్షించింది.

మునిగిపోతున్న వాడికి చిన్న ఆధారం దొరికి నట్లు, మృత్యు ముఖంలో వున్నవాడికి ఆరోగ్యం చేకూరినట్లు. బాధామయమైన మహేశ్వరి మనసుకి పన్నీటి జల్లులా కనిపించింది

వివాహ వేదికలోని ఆ ప్రకటనలో అతడు అందరిలా డిగ్రీ కావాలంటూ అడుగలేదు. ఉద్యోగం అడుగ లేదు. బిజినెస్ పెట్టుకోవడానికి ఆర్థిక స్థోమత కావాలంటూ కూడా అడుగలేదు.

కేవలం, చనిపోయిన తన మొదటి భార్యా ముగ్గురి పిల్లలకి తల్లి ప్రేమను అందించగలిగి, తనని భర్తగా ఆదరించే ముప్ఫై సంవత్సరాలు దాటిన స్త్రీ కావాలని, వితంతువు అయినా ఫరవాలేదని వ్రాశాడు.

తను వితంతువు కాకపోయినా, ముప్ఫై సంవత్స రాలు దాటిన స్త్రీ కాకపోయినా, ఆ పిల్లల్ని కన్న తల్లిలా చూసుకోగలదు. అతడిని భర్తలా గౌరవించగలదు. ముఖ్యంగా తన తల్లిదండ్రుల సంతోషం తనకి కావాలి. అనుకుంది మహేశ్వరి. పాతకాలంనాటి గోడ గడియారం టంగ్ మని గంట కొట్టటంతో ఆలోచనల్లోంచి ఉలిక్కిపడింది మహేశ్వరి. తలఎత్తి గడియారం వంక చూసింది. ఒకటిన్నర, చాలా రాత్రి అయిపోయిందే అను కుంటూ మంచినీళ్ళు తాగి వచ్చి తల్లి ప్రక్కన పడుకుంది మహేశ్వరి. అలసిన ఆమెను నిద్రాదేవి లాలనగా తన ఒడిలోకి తీసుకుంది.

★ ★ ★ ★

అంత త్వరగా అతడి దగ్గరినుంచి ఉత్తరం వస్తుందని ఊహించని మహేశ్వరి వారం రోజుల తర్వాత తన పేరు మీద వచ్చిన కవరుని ఆతృతగా అందుకుంది.

మహేశ్వరిగార్కి,

నేను పంపిన ప్రకటన చదివి మీరు వ్రాసిన ఉత్తరం చేరినది. విషయాలు తెలిశాయి. నేను ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా జాబ్ చేస్తున్నాను. నాకు ఇద్దరు బాబులూ, ఒక పాపా ఉన్నారు. వాళ్ళు ముగ్గురూ పదేళ్లలోపు వారు. అయిదేళ్ల క్రితం బస్ యాక్సిడెంట్‌లో నా భార్యా ఈ లోకం విడిచి వెళ్ళిపోయింది. అప్పటి నుంచీ నా పిల్లల్ని మా అత్తగారే పెంచుతుంది. ఆవిడకి ఇప్పుడు వయస్సు ఎక్కువ అవటంలో పిల్లల్ని చూచే ఓపిక తగ్గిపోయింది. అందుకే వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. వారికి పోయిన తల్లిని తిరిగి తీసుకురాలేక పోయినా ఆ తల్లి స్థానంలో మరో తల్లిని పెట్టి ఆ లోటు తీర్చాలనుకున్నాను. పిల్లల తల్లిగానే కాకుండా నా భార్యగా మిమ్మల్ని అను రాగంతో చూసుకోగలను. మీరు మా యింటికి వస్తే పూర్తిగా అన్ని వివరాలు తెలుసుకుని నేను మీకు నచ్చితే వివాహం చేసుకో వచ్చును. మీరు వస్తారని మీ రాకకోసం ఎదురు చూస్తుంటాను –

ఇట్లు,
జయరామ్.

ఉత్తరం మడిచి కవరులో పెట్టింది మహేశ్వరి.

తనకి నచ్చుటం, నచ్చకపోవటం అంటూ ఏదీ లేదు.

అతడు ఎలా వున్నా, ఎలాటి వాడైనా అతడిని వివాహం చేసుకోడానికేసిద్ధపడింది తను.

అతడి ఉత్తరాన్ని బట్టి అతడు మంచి వాడేనని మనస్సులో మారుమూల ఎక్కడో చెబుతుంది.

అది మాత్రం నిజమేననుకుంది మహేశ్వరి.

అదృష్టవశాత్తు అతడి ఊరు తమ ఊరికి దగ్గరే. కేవలం గంటన్నర బస్ ప్రయాణం. ఉదయం వెళ్ళి సాయంత్రానికి తిరిగి రాగలదు.

కాని అమ్మా, నాన్నకి ఎలా చెప్పటం. చెప్పకుండా వెళ్ళాలంటే బాధనిపిస్తుంది. చెబితే ఆ రెండో పెళ్ళి వాడినా మేము ఉన్నా మనుకున్నావా చచ్చా మనుకున్నావా అంటుంది. ఆ ఆవేశంలో అమ్మ ఏదైనా అఘాయిత్యానికైనా పాల్పడవచ్చు. అమ్మకి పట్టుదల ఎక్కువ. చేసుకోకపోతే తన గురించి ఇంట్లో బాధలూ, కన్నీళ్ళూ తప్పవు. ఇప్పుడెలా చేసుకున్నా, చేసుకోకపోయినా అమ్మకి బాధే. కొన్ని క్షణాలు అలాగే ఆగిపోయింది. తన తల మీద పడే తలంబ్రాల కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూచే అమ్మ. తనలోని అసమర్థతకి అనుక్షణం కుమిలిపోయే నాన్న జ్ఞాపకం రావటంతో ఏది ఏమైనా సరే తాను పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ముందు అమ్మా నాన్నకి తెలియనివ్వకుండా తన తల మీద అక్షింతలు పడ్డాక నెమ్మదిగా నచ్చచెప్పవచ్చులే అనుకుంది. అలా అనుకున్నాక స్థిమితపడ్డ మనసుతో ఫలానా రోజు వస్తున్నానంటూ జయరామ్‌కి ఉత్తరం వ్రాసి ప్రక్కింటి కుర్రవాడితో పోస్ట్‌కి పంపించింది మహేశ్వరి.

"ఎదురుచూడని దేవుడు"

మహేశ్వరి బయలుదేరి వెళ్ళే రోజు రానే వచ్చింది. ఇంతవరకూ ఉత్తరాల సంగతి అమ్మా, నాన్నకి తెలియనివ్వకుండా జాగ్రత్తపడింది. ఈ రోజు ప్రయాణం సంగతి తెలియనివ్వకుండా జాగ్రత్త పడితే, అదృష్టంవల్ల అతడు ఈ వివాహానికి ఒప్పుకుంటే ఆ తర్వాత అమ్మా నాన్నకి నెమ్మదిగా చెప్పుకోవచ్చులే అనుకుంది. ఆ అభిప్రాయంతో చకచకా లేచి నీళ్ళు పెట్టుకుని స్నానం చేసింది. ఉప్మా చేసి తల్లీ తండ్రికి పెట్టి వెంటనే వంట మొదలు పెట్టింది మహేశ్వరి. త్వరత్వరగా వంట ముగించేసి తల్లి ప్రక్కనే వచ్చి కూర్చుంది.

సన్నగా పుల్లలా వున్న తల్లి చేతిని ఆప్యాయంగా తన చేతిల్లోకి తీసుకుని వెళ్ళమంటుందో, వద్దంటుందో తెలియని సందేహాల మధ్య "అమ్మా ప్రక్క ఊరిలో నా స్నేహితురాలి పెళ్ళి వుంది. వెళ్ళి సాయంత్రం లోపల వచ్చేస్తానమ్మా" అంది.

"ఏమిటమ్మా స్నేహితురాలి పెళ్ళికి ఒక్క దానివీ మరో ఊరు వెళ్ళి వస్తావా వద్దమ్మా వద్దు. ఆడపిల్లవి ఒంటరిగానా, అసలే రోజులు బాగా లేవు" ఒంటరిగా కూతురిని పంపించటం ఏ మాత్రం ఇష్టంలేదు అన్నపూర్ణమ్మకి.

"అమ్మా నేనెప్పుడూ ఇలా ఎక్కడికీ వెళతానని అడగ లేదు కదమ్మా, అమ్మా ప్లీజ్ ఈ ఒక్కసారికి పంపించమ్మా, సాయంత్రంలోపు తిరిగి వచ్చేస్తాను మా అమ్మ మంచిది. నన్నుతప్పకుండా పంపిస్తుంది కదమ్మా" తల్లి మెడ చుట్టూ రెండు చేతులువేసి గారంగా అంది మహేశ్వరి.

"పరిస్థితులు అర్థం చేసుకున్న కూతురిలో ఎప్పుడూ ముభావం, గంభీరమూ తప్ప అల్లరి తనం చూడని అన్నపూర్ణమ్మ ఎంతో ఆశ్చర్యపోయింది "పోనీలే పూర్ణా స్నేహితురాలి పెళ్ళి చూడాలని దానికి ఉత్సాహంగా ఉంది కాబోలు. దాని ఉత్సాహన్ని కాదనకు" అన్నారు జానకీ రామయ్యగారు

"సరే వెళ్ళమ్మా వెళ్ళి పెందరాడి వచ్చేసెయ్ ఆలస్యం అయితే నీకోసం ఎదురు చూడటమే తప్ప అక్కడికి రాలేరు మీ నాన్నగారు" భర్తమాటని కాదనలేక, కూతురి ఉత్సాహన్ని పాడు చేయటం ఇష్టంలేక చివరికి ఒప్పుకుంది అన్నపూర్ణమ్మ ఒప్పుకుందే కాని ఆమె మనసంతా అన్య మనస్కం-గానే వుంది.

ఎకువ బయట తిరిగే అలవాటులేని కూతురు పరాయి ఊరెళ్ళి క్రమంగా వస్తుందా ఎంత సాయంత్రం లోపు వచ్చేస్తానన్నా, వేళకి బస్‌లు దొరుకుతాయా, ఆ దొరికిన బస్‌లు మార్గమధ్యంలో చెడిపోకుండా, ఉంటాయా, మహీ వచ్చేసరికి చీకటైపోదుగదా. ఆ తల్లి మనస్సులోని ఊహలు ఎక్కడెక్కడికో ఎగిరిపోసాగాయి.

తన ప్రయాణానికి అంత త్వరగా అనుమతి దొరికి-నందుకు మనసులో మురిసిపోయింది మహేశ్వరి వెంటనే దుస్తులు మార్చుకోడానికి వంట గదిలోకి వెళ్ళింది. గబగబా చీర విప్పి తనకున్న మంచి చీరల్లోని ఓ రోజ్‌కలర్ చీరతీసి కట్టుకుంది మ్యాచింగ్ బ్లౌజ్ వేసుకుంది. తలంటుకున్న పొడ-వాటి కురులను జడ అల్లి చివర రబ్బర్ బాండ్ పెట్టింది. రెండు చేతులనిండుగా గాజులు వేసుకుని నుదుట ఎర్రని బొట్టు గుండ్రంగా పెట్టుకుంది కళ్ళకి సన్నగా కాటుక పెట్టి అందమైన తన రూపాన్ని అద్దంలో చూసుకుని తృప్తిగా నిట్టూర్చింది చేతి-లోకి చిన్న పర్సు తీసుకుని తల్లి తండ్రికి వెళ్ళొస్తానని చెప్పి బయలుదేరింది మహేశ్వరి

* * * *

కాలింగ్ బెల్ మ్రోగటంతో వెళ్ళి తలుపు తెరిచింది వంట మనిషి రంగమ్మ

ఎదురుగా కొంగు భుజాల చుట్టూ కప్పుకుని అందం, అణకువా, సంస్కారం గల యువతిని చూసి "ఎవరమ్మా నీవు, ఎవరు కావాలి ఆప్యాయంగా అడిగింది రంగమ్మ "జయరామ్‌గారి ఇల్లు ఇదే-నాండి వారు లోపల ఉన్నారా?" తలుపు తెరిచి యాభై సంవత్సరాలు దాటిన వితంతు స్త్రీని చూసి అడిగింది మహేశ్వరి.

మృదు మధురమైన ఆమె కంఠస్వరాన్ని లోపల

"పేలంస్టీల్‌ప్లాంట్" ప్రాంగణంలో ఇటీవల జరిగిన వివిధభాషల నాటిక పోటీలలో "సేలంలో ఉన్న తెలుగు సంఘం "లేపాక్షి"చే ప్రదర్శింపబడిన "మాజీ ఎం. ఎల్. ఏ" నాటికలో ఒక సన్నివేశం. ఈ నాటిక ఉత్తమనటుని బహుమతి గెలుచుకున్నది.

మెచ్చుకుని ఉన్నారమ్మా ఇక్కడ వుండండి. బాబు గారిని పిలుస్తాను." లోపలికి వెళ్ళింది. రంగమ్మ.

చుట్టూ పూల **తోట** మధ్య పొందికగా ఉన్న పొదరిల్లులా వున్న అందమైన ఆ డాబా ఇంటిని **ఆశక్తిగా** చూస్తుండి పోయింది. మహేశ్వరి.

కాలేజికి సెలవుపెట్టి మహేశ్వరి కోసం ఎదురు **చూస్తున్న** జయరామ్ రంగమ్మ చెప్పిన కబురు విని **చదువుతున్న** పేపర్ ప్రక్కన పెట్టేసి బయటికి **వచ్చాడు.**

గుమ్మంలో పచ్చని ఛాయలో, చక్కని ముఖ **కవళికలో**, సన్నగా, సుకుమారంగా జాఫీ తీగలా వున్న **అందమైన** ఇరవై రెండు సంవత్సరాల **యువతిని చూసి** షాక్ **తిన్నాడు** జయరామ్. **ఆ షాక్‌లో నుంచి త్వరగా కోలుకో లేక పోయాడు.**

చూసిన వెంటనే ఎదుటి మనిషిలో గౌరవం **ఆత్మీయతా భావం వెలువడేలా** చేసే ఈ చిన్నారి **సౌమ్యమూర్తేనా మహేశ్వరి అంటే.**

ముప్ఫయి సంవత్సరాలు దాటిన ఏ వికంతు **స్త్రీయో అనుకున్నాడు తను. తను** కోరుకున్నది **కూడా అలాటి స్త్రీనే.**

ఓమైగాడ్, తన ఊహకి, వాస్తవానికి ఎంత తేడా.

ఒక వేళ ఈమె మహేశ్వరియేనా లేక మరెవరైనా అమ్మాయి. తన అడ్రస్ పొరపాటు పడి తన ఇంటికి వచ్చిందా అదే అయి వుంటుందిలే అనుకున్నాడు.

అతడు అనుకుంటున్నది అబద్ధం అన్నట్టుగా "నమస్కారమండీ నా పేరు మహేశ్వరి నేను వ్రాసిన ఉత్తరం మీకు చేరినదనుకుంటాను." కర్తవ్యం మరచి తన వైపు ఆశ్చర్యంగా చూస్తున్న నలభై సంవత్సరాల వ్యక్తిని జయరామ్‌గా భావించి అంది మహేశ్వరి.

"నమస్తే లోపలికి రండి" సందేహాలన్నీ ప్రక్కకి నెట్టి సాదరంగా లోపలికి ఆహ్వానించాడు. జయరామ్.

అతడి వెనుక అడుగులు వేసింది. మహేశ్వరి.

"కూర్చోండి. డ్రాయింగ్ రూమ్‌లోని సోఫాని చూపెడుతూ అన్నాడు.

"సోఫాలో కూర్చుని గోడలకి తగిలించి వున్న అందమైన ప్రకృతి దృశ్యాల ను చూడసాగింది మహేశ్వరి.

మహేశ్వరి ఎదుట ఉన్న మరో సోఫాలో కూర్చుంటూ అన్నాడు జయరామ్.

"మహేశ్వరిగారూ అన్ని వివరాలు తెలిసే మీకు ఇష్టమని మీరు ఈ వివాహానికి అంగీకరిస్తున్నారా"

అంత చిన్న వయస్సులో మహేశ్వరి తన లాంటి రెండో పెళ్ళి వాడిని కోరుకోవటంలో ఉన్న కారణమేమిటో అర్థం కాలేదు జయరామ్‌కి.

అవునండి అన్ని వివరాలు తెలిసే మీకు ఇష్టమైతే మిమ్మల్ని వివాహం చేసుకోవాలనుకుంటున్నాను." తెల్లని రంగులో, అక్కడక్కడా నెరిసిన వెంట్రుకలతో [illegible] గా బలంగా ఉంది, తెల్లని లాల్చీ పైజామా

"ఎదురుచూడని దేవుడు"

☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆ ☆☆☆☆

[illegible] తన్ను అంత రూపాన్ని మరొసారి మనసులో జ్ఞాపకం చేసుకుంటూ తలవంచుకుని అన్నది మహేశ్వరి. మహేశ్వరి మనసులో ఏ నిర్ణయం తప్ప నునుసిగ్గులూ, కలవరపాట్లూ లేవు.

"స్వచ్ఛతతో కూడిన నిర్మలమైన ఆమె ముఖంలో అమాయకత్వమే తప్ప మరో భావం కల్పించలేదు జయరామ్‌కి.

బస్ ప్రయాణానికి చెదిరిన ఆమె తలనీ అలసినట్టుగా వున్న ఆమె ముఖాన్ని చూసి,

"మహేశ్వరిగారూ ముందుగా వెళ్ళి ముఖం కడుక్కొని రండి అన్ని విషయాలూ తర్వాత మాట్లాడుకుందాం" మహేశ్వరితో అని రంగమ్మ అంటూ పిలచాడు జయరామ్.

"అమిటి బాబూ" చీర కొంగుకి చేతులు తుడుచుకుంటూ వచ్చింది. రంగమ్మ.

"రంగమ్మా మహేశ్వరి గారికి బాత్ రూమ్ చూపించు" అన్నాడు

"ఇలా రామ్మా" అంది రంగమ్మ.

ప్రయాణపు బడలిక, బస్‌లో ఒత్తిడివల్ల చికాకుగా ఉన్న మహేశ్వరికి చల్లని నీటితో ముఖం కడుక్కోవాలనిపించడం వల్ల మౌనంగా రంగమ్మ వెనుకనే వెళ్ళింది.

"ఇదుగో ఇదేనమ్మా బాత్‌రూమ్ లోపల సోప్, టవలూ వున్నాయి." రంగమ్మ మాటలకి **"అలాగే** నంటూ" లోపలికి వెళ్ళింది మహేశ్వరి.

ముఖం కడుక్కొని బయటికి వచ్చాక, రంగమ్మ **అందించిన** కుంకుమ భరిణి లోంచి కుంకుమ **తీసుకుని** నుదుట గుండ్రంగా బొట్టు పెట్టుకుని వచ్చి సోఫాలో కూర్చుంది మహేశ్వరి.

రంగమ్మ **అందించిన** టీ కప్పుల్లో ఒకటి మహేశ్వరికి **అందించి** మరొకటి తను **తీసుకున్నాడు** జయరామ్.

చల్లటి నీటితో ముఖం కడుక్కొని **వేడివేడి టీ త్రాగాక ప్రయాణపు బడలిక పూర్తిగా తగ్గి పోయింది మహేశ్వరికి. కొన్ని క్షణాల తర్వాత.**

ఖాళీ కప్పు ప్రక్కన పెడుతూ అన్నాడు జయరామ్.

"మహేశ్వరి గారూ నా తల్లి తండ్రులు నా చిన్నతనంలోనే పోయారు. మా మేనమామే నన్ను పెంచి పెద్ద చేసి చదువు చెపించారు. మా మేనమామకి ఒక్కతే కూతురు. తన పేరు రాజేశ్వరి. రాజేశ్వరికి నేనంటే ఎంతో ఇష్టం, నేను కూడా రాజేశ్వరిని మనస్ఫూర్తిగా ప్రేమించాను. మా ప్రేమని అర్థం చేసుకున్న మా మేనమామగారు మా ఇద్దరికీ వైభవంగా వివాహం జరిపించారు. లోకంలో మా అంత అదృష్టవంతు లెవరూ లేరని ఎంతగానో మురిసి పోయాము. మా మురిపాన్ని చూడలేని ఆ భగవంతుడు, పిల్లలని నా దగ్గర వదిలి ప్రక్క ఊరిలో స్నేహితురాలు పెళ్ళికి వెళ్ళివస్తున్న నా రాజీని తన దగ్గరికి తీసుకుని వెళ్ళిపోయాడు. నేను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన నా రాజీ నాకు కనిపించని దూరానికి వెళ్ళి పోయింది. చిన్నప్పటి నుంచి నాతో కలిసి, ఆడీ పాడీ నన్ను లాలించి దగ్గరకి తీసుకున్న రాజీ, ఒంటరితన మంటే ఏమిటో తెలియనివ్వకుండా నన్ను అంటి పెట్టుకుని వుండే నా రాజీ నన్ను ఒంటరివాడిని చేసి వెళ్ళి పోయింది. నన్ను తన దగ్గరికి రానీయకుండా తన ప్రతిరూపాలని నా కాళ్ళకి బంధంగా వేసి మరీ వెళ్ళి పోయింది. రాజీ మరణం నన్ను పిచ్చి వాడిని చేసింది. పుట్టిన ఒకే ఒక కూతురు తమని అర్థాంతరంగా వదిలి వెళ్ళి పోవటం మా అత్త మామల్ని మానసికంగా కృంగదీసింది. వెళ్ళి పోయిన రాజీని మరచిపోలేక, ఆ రాజీని,రాజీకి పుట్టిన ముగ్గురి పిల్లల్లో వెతుక్కుంటూ కాలం గడుపుతూన్నాను. కాని ముందుకు పోతున్న కాలం వారిలోని ఓపికను హరించి వేస్తుంది. అందుకే నా పిల్లల్ని ఇక్కడికి తీసుకు రావాలని నిర్ణయించుకున్నాను. నా పిల్లల్ని కన్న తల్లిలా హృదయానికి హత్తుకునే ఓ అమ్మ కావాలని ప్రకటన వేయించాను."

రెండు క్షణాలు ఆగి మళ్ళీ అన్నాడు.

"మహేశ్వరిగారూ నా గురించి మీకు అంతా చెప్పాను. ఇక మిమ్మల్ని చూసిన దగ్గర నుంచి నేను ఊహించిన మహేశ్వరికీ, మీకూ చాలా తేడా కన్పించడంతో, ఆశ్చర్య పోయాను. అన్ని వివరాలు తెలిసి కూడా మీరు నన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారంటే దానికి బలమైన కారణమేదో ఉండి ఉంటుంది. మీకేమి అభ్యంతరం లేకపోతే దానికి కారణమేమిటో చెప్పండి" తలవంచుకుని కూర్చుని ఉన్న మహేశ్వరి వైపు చూస్తూ అన్నాడు.

తలఎత్తి అతడి వైపు చూసింది మహేశ్వరి.

అతడిలో ఆవేశంలేదు, కోరిక లేదు, అధికారం లేదు, హేళనలేదు. మంచితనం, మానవత్వం, సౌమ్యం ఉంది. నిర్మలంగా, నిశ్చలంగా ఉన్న అతడి కళ్లలో పెద్దవాళ్ళు పసిపాపల వైపు చూసే చూపుల్లోని కరుణా ఆప్యాయతా, అనురాగం కన్పించాయి. మహేశ్వరికి. అతడు సంస్కారవంతుడని గ్రహించింది. అతడిని వివాహం చేసుకోవాలనే ఆమె నిర్ణయంలో ఏ మార్పు రాలేదు.

అతడివైపు చూస్తూ నెమ్మదిగా అంది.

"జయరామ్‌గారూ మీరూ అనుకున్నట్లుగా నేను మిమ్మల్ని వివాహం చేసుకోటానికి కారణాలు ఉన్నాయి. ముందుగా నేను మధ్య తరగతి తల్లి తండ్రులకు ఉన్న అయిదుగురు ఆడపిల్లల్లో ఆఖరి దాన్ని కావటం నాకు డబ్బుతో భర్తని కొనుక్కునే ఆర్థిక స్తోమత లేకపోవటం, నా తల మీద పడే తలంబ్రాలని చూడాలని తపన పడే నా తల్లి తండ్రుల మనసుకి సంతోషం కలిగించడం కోసం

న్యూఢిల్లీ లేఖ

(5 వ పేజీ తరువాయి)

మూడు బాంకులకి చెందిన ఛైర్మన్‌లని ఉద్యోగాల నుంచి తొలగించారు లండన్‌లో. తదితర చోట్ల జరిగిన దుర్వినియోగమే దానికి కారణం. సేఠియా వ్యవహారంలో మూడువందల కోట్ల రూపాయల పైగా దుర్వినియోగం జరిగింది. స్వరాజ్‌పాల్ వ్యవహారంలో ఒక బాంక్ ఇరుక్కున్నది. దానిక సంబంధించిన ప్రధానమైన వ్యక్తుల ఉద్యోగాలు ఊడిపోయాయి. కాని ఇంత పెద్ద ఎత్తున జరిగిన ఈ వ్యవహారం వాళ్ల రాజకీయ పెద్దలకి తెలియకుండా జరిగించంటే నమ్మటం కష్టం. ఆ బాంక్‌లు అంత పెద్ద మొత్తాలకి నీళ్లు వదులుకోవాల్సిందే పన్నులు కట్టేవారే ఆ నష్టాన్ని భరించాల్సి ఉంటుంది. అవి పన్ను కట్టేవారి బాంక్‌లేకదా మరి' అయితే ఆ డబ్బు అకారణంగా అదృశ్యం అయి-పోలేదు. దానివల్ల ఎవరో కొందరు అపారమైన లాభం పొందే వుంటారు. ఎవరు ఏమేం చేసింది దానిలో ఉన్న వారికే తెలుసు. అయినా విచారణ-వల్ల ఏదీ బయటకి రాదు. ఎవరో ఒకళ్లు పట్టు-బడవచ్చు కాని సేఠి స్విట్జర్లాండ్‌లో ఉంటాడు, మిగతా వారు బాగా డబ్బు చేసుకొని ఎక్కడ వాళ్లక్కడ తప్పుకొంటారు.

ఈ ప్రభుత్వ రంగంలో సర్వత్రా కనిపించే అంశం ఒకటి ఉంది. పంచవర్ష ప్రణాళికలు అయినా, జాతీయ బాంక్‌లు అయినా రాజకీయనాయకుల చేతికందే పనిచేస్తాయి. ఈ దేశంలో అవినీతికి అదే మూల కారణం జాతీయ బాంక్‌లన్నింటిని తిరిగి ప్రైవేటు రంగంలోకి తీసుకువస్తే అవి మరింత శ్రద్ధగా పని చేయడమే కాక వాటిలో పని చేసే ఉద్యోగులు కూడా మరింత మర్యాదగా వ్యవహ-రించడం కనిపిస్తుంది. అంతే కాకుండా నల్ల-డబ్బుని అరికట్టేందుకు వారుకూడా తోడ్పడ గలుగు-తారు. అత్యున్నత శిఖరాలని అందుకున్న ఈ వ్యాపారం రాజకీయ నాయకులు తమవంతు వాటాని కొల్లగొట్టుకు పోవడానికి తప్ప సోషలిజానికీ, దేశ సంక్షేమానికీ ఏ విధంగానూ దోహదం చెయ్యదు. ప్రభుత్వరంగం ఎంత పెద్దదిగా ఉంటే అవినీతికూడా అంత భారీ ఎత్తున ఉంటుంది. యూరోప్‌లో ఎక్కువ అవినీతి ఉన్నదేశం ఇటలీ అక్కడ ప్రభుత్వ-రంగం మనదేశంలోలాగే చాలా పెద్దది. అతి తక్కువ అవినీతి గలదేశం డెన్మార్క్ అక్కడ అసలు ప్రభుత్వ రంగం లేనేలేదు. మీ వ్యాపారంతో ఎవరికీ ఎలాంటి సంబంధం ఉండదు. అందువల్ల అక్కడ రాజకీయ నాయకులకి లంచం ఇవ్వాల్సిన పనిలేదు. పరి శ్రమలు స్థాపించడానికి, ఖరీదైన వాటి దిగుమతికి లైసెన్సులు, పర్మిట్లు అక్కడ రాజకీయ నాయకులు ఇవ్వరు. మీ వ్యాపారం అంతా స్వయంగా మీరె చూసుకోవాలి. మరొకరి ప్రమేయం దానిలో ఉండదు. అందుకే డెన్మార్క్‌లో నల్ల డబ్బులేదు □

"ఎదురు చూడని దేవుడు"

క్షణం ఆగి మళ్లీ అంది జయరామ్‌గారూ మాది మధ్య తరగతి కుటుంబం, ఉన్నవారికీ, లేని వారికీ లేని కొన్ని కట్టుబాట్లూ, ఆచారాలూ మధ్య తరగతి వారి నరనరాల్లో జీర్ణించుకుపోయాయి. మా నాన్న గారు ఎలిమెంటరీ స్కూల్ మాష్టారు. మా నాన్న గారికి అయిదుగురు సంతానం. ఆ అయిదుగురూ ఆడపిల్లలే కావటం మా నాన్నగారికి మనశ్శాంతిని పోగొట్టింది. పిల్లలు పెరుగుతూ వుంటే కొన్ని కొన్ని కోరికలకి సమాధికడుతూ, అప్పులు చేస్తూ, ఉన్న కొద్దిపాటి ఆస్తి పాస్తులను అమ్ముకుంటూ ఒక్కొక్క అమ్మాయికి, పెళ్లి చేస్తూ వచ్చారు. ముగ్గురమ్మాయిల పెళ్లిళ్లు చేసేసరికి మా నాన్న గారికి రిటైర్‌మెంట్ ఆర్డర్స్ చేతికి వచ్చాయి. ఆ ఆర్డర్స్‌తో పాటు వచ్చిన డబ్బులో నాలుగవ అమ్మాయి పెళ్లి అయిందనిపించారు. ఇక మిగిలింది శిథిలమై పోతున్న చిన్న పెంకుటిల్లూ, పెళ్లికి సిద్ధంగా ఉన్న ఆఖరి కూతురూనూ. అప్పటికే మా నాన్నగారి ఒంట్లో రక్తమంతా హరించుకు పోయింది. కూతురి పెళ్లి తలపెట్టడానికి కూడా చేతిలో చిల్లి గవ్వలేదు. ఎక్కడా పైసా అప్పు పుట్టలేదు. వచ్చే పెన్షను రెండు పూటలా తినడానికే సరిపోయేదికాదు. ఇక కూతురి పెళ్లి ఎలా చేయగలము అన్న ఆలోచనలో, అంతకు మించి ఏ సుఖమూ, సంతోషమూ లేకుండా కూతురి జీవితం కన్నీటిమయం చేస్తున్నామనే బాధతో అనుక్షణం తమలో తాము కుమిలి పోయేవారు మా అమ్మా, నాన్నా, నా మూలంగా వారు పడే బాధ చూస్తుంటే నా గుండె నిస్సహాయంగా కన్నీరు కార్చేది. నేను ఎందుకు పుట్టానా అని బాధపడే దాన్ని. ఆ పరి స్థితుల్లో నేనేం చెయాలో తోచని స్థితిలో మీ ప్రకటన చదివాను. నా తల్లి దండ్రులకి సంతోషం కలిగించడమే కాకుండా నా జీవితానికి ఓ తోడు లభిస్తుందని ఆశించాను. మనసుని అర్థం చేసు కుని, మనసున, మనస్సై కలసి పోయే వ్యక్తి లభిం చాలే కాని అతడి మంచి వ్యక్తిత్వం ముందు అతడి వయసు అడ్డురాదు. అందుకే మీ ప్రకటన చదివి ఉత్తరం వ్రాశాను. జయరామ్‌గారూ నేను మీకు నచ్చితే, మీకు నామీద ఏ కొంచెమైనా ప్రేమా జాలీ అనేవి ఉంటే మనం చేసుకో బోయే ఈ వివాహానికి ముందు మీరు రెండో పెళ్లి వారనీ, మీకు ముగ్గురు పిల్లలు ఉన్నారనీ ముందుగా మా తల్లి దండ్రులకి తెలియనివ్వకండి. ఆ తర్వాత వారికి నే నెలాగో సర్ది చెప్తాను. ఏ పేదతల్లి తండ్రులైనా కూతురి సుఖాన్నే కోరు కుంటారు కదా.

జయరామ్‌గారూ మరో విషయం. మా తల్లి దండ్రులు సంతోషం కోసమే కాకుండా నా కోసం కూడా చేసుకునే ఈ వివాహంవల్ల మీ పిల్లలకూ, మీకూ ఎటువంటి బాధా కలుగ నివ్వనని ప్రామిస్ చేస్తున్నాను." అప్రయత్నంగా మహేశ్వరి కళ్లు నీటితో నిండాయి. ఆ నీళ్లు నిండిన కళ్లని అతడికి చూపించటం ఇష్టంలేక తలవంచుకుని చేతి వేళ్ల వైపు చూస్తుండి పోయింది మహేశ్వరి.

పెళ్లి కాబోయే మధ్య తరగతి అమ్మాయిల మనస్సుల్లో ఎంతటి సుడిగాలులు వీస్తుంటాయో అర్థమయింది జయరామ్‌కి. ఆ సుడిగాలుల్లో ఎంత మంది అమ్మాయిల జీవితాలు తెగిన గాలిపటాల్లా ఎగిరిపోతున్నాయో, ఆ ఎగిరిపోయిన గాలిపటాలు ఎలాటి ముళ్ల కంచెల్లో చిక్కుబడి పోతున్నాయో అర్థం చేసుకున్న జయరామ్ మనసు కొన్ని క్షణాలు బాధతో నిండిపోయింది.

మహేశ్వరిని చూసిన మొదటి క్షణం నుంచి మహేశ్వరి పట్ల అతడికి తెలియకుండానే అతడి మనసులో క్షణ క్షణానికీ పెరిగి పోతున్న అనురాగం సింహాసన మంత ఎత్తులోకి ఎదిగి పోయింది. ఆ అనురాగపు సింహాసనం మీద మహేశ్వరిని కూర్చో బెట్టి అవిరామంగా కారే మహేశ్వరి కళ్లలోని ఆనంద భాష్పాలను తనివి తీరా చూడాలనిపించింది జయ రామ్‌కి.

అతడికి ఆ క్షణంలో అందమైన ఒక అతని రూపం మదిలో మెదిలింది. ఏదో నిశ్చయానికి వచ్చిన వాడిలా.

"మహేశ్వరి గారూ వారం రోజుల్లో మీకు అన్ని విషయాలూ తెలుపుతూ ఉత్తరం వ్రాస్తాను. అది చదివి మీరు వివాహానికి సిద్ధంగా ఉండండి అన్నాడు,

"సరే మరి నేను వెళ్లి వస్తానండి" అంటూ సోఫాలో నుంచి లేచింది మహేశ్వరి.

"తప్పక వివాహం జరుగుతుంది. ఇక నుంచీ మీరేమీ బాధ పడకండి. గేటు వరకూ వచ్చి అన్నాడు జయరామ్.

"అలాగే" తమ వివాహం జరుగుతుందనే ఆశతో చిరునవ్వుతో అతడికి వీడ్కోలు చెప్పింది మహేశ్వరి.

"భార్గవా మహేశ్వరిని వివాహం చేసుకుంటావా"

మరునాటి సాయంత్రం తోటలో కర్చీలు వేయించు కుని కూర్చున్నాక మహేశ్వరి గురించి పూర్తిగా చెప్పి అతడి అభిప్రాయాన్ని అడిగాడు జయరామ్.

జయరామ్ పని చేసే కాలేజీలోనే సంవత్సరం క్రితం ఇంగ్లీష్ లెక్చరర్‌గా కొత్తగా వచ్చి చేరాడు భార్గవ భార్గవ్ అవివాహితుడైన పాతికేళ్ల యువ కుడు. భార్గవ్ అందగాడే కాకుండా తెలివితేటలుకల బుద్ధిమంతుడైన యువకుడని భార్గవ వచ్చిన నెల రోజుల్లోనే తెలుసుకున్నాడు జయరామ్.

నా అన్నవాళ్లు ఎవరూ లేని, కష్టపడి చదివి అభివృద్ధిలోకి వచ్చిన భార్గవ్ అంటే ఎంతో ఇష్టం జయరామ్‌కి. భార్గవ్‌ని స్వంత తమ్ముడిగా అభిమా

నంగా చూసుకునేవాడు తన ఇంట్లోనే కలిసి ఉందా మని జయరామ్ ఎంత చెప్పినా వినకుండా ప్రతి రోజూ జయరామ్‌ని కలుసుకోడానికి వీలుగా ఉంటుందని జయరామ్ ఉండే వీధిలో నే గది అద్దెకు తీసుకుని ఉండేవాడు భార్గవ్.

ప్రతి ఆదివారం జయరామ్ ఇంట్లోనే భోజనం చేసి రాత్రికి రూమ్‌కి వెళ్ళేవాడు. తన ఒంటరి జీవితంలో స్నేహితుడిగా, ఆత్మీయుడిగా తనను అభిమానించే జయరామ్ అంటే భార్గవ్‌కి ఎంతో ఇష్టం. తన కంటే పెద్దవాడైన తనని స్వంత తమ్ముడిలా ఆదరించే జయరామ్ స్నేహం లభించటం తన అదృష్టంగా భావిస్తాడు భార్గవ్.

ఈ రోజు జయరామ్ మహేశ్వరి గురించి చెబితే అతడి మనసులో ఆనంద తరంగాలు ఉవ్వెత్తున లేచాయి.

"జయా కన్న తల్లి తండ్రుల ప్రేమా, తోబుట్టువుల ప్రేమా ఎలా ఉంటుందో తెలియని నాకు అన్ని ప్రేమలూ అందించావ్. అంతే కాకుండా నా వివాహం చక్కని సంస్కారవంతమైన అమ్మాయితో జరుపుతానని నిశ్చయించుకున్న నీకు నేనే విధంగా కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కావటంలేదు." కృతజ్ఞతా భావంతో అన్నాడు భార్గవ్.

"మనలో మనకి కృతజ్ఞతలు ఎందుకురా పిచ్చివాడా ఏ కట్న కానుకలూ ఆశించకుండా మహేశ్వరిని పెళ్ళి చేసుకోవాలనుకునే నీ మంచి మనసుకి నేనే కృతజ్ఞతలు అవునా" అన్నాడు జయరావ్.

"జయా ఇంకెప్పుడూ అలా అనకు" భార్గవ్ గొంతులో వెలువడిన బాధకి చలించిపోయి "భార్గానీ మనసు నాకెప్పుడో తెలుసు" పద టిఫిన్ చేద్దాం" నవ్వుతూ భార్గవ్ భుజం మీద చెయ్యేసి ఆప్యాయంగా లోపలికి తీసుకెళ్ళాడు జయరామ్.

*　　　*　　　*　　　*

ఇద్దరి తరపున పెళ్ళి పెద్ద తనే అయి దేవుని ఎదుట ఆడంబరంగా వివాహం జరిపించాడు జయరామ్. కలలో కూడా ఊహించని విధంగా మహీ పెళ్ళి చక్కని ఈడూ జోడైన కుర్రవాడితో ఆడంబరంగా జరుగుతుంటే కొన్ని క్షణాలు కలో నిజమో అర్థం కాలేదు అన్నపూర్ణమ్మకి.

కూతురి తల మీద పసుపు పచ్చని తలంబ్రాలు ముత్యాల్లా జారుతుంటే చూస్తూ అధిక సంతోషాన్ని ఆపుకోలేని అన్నపూర్ణమ్మ కళ్ళల్లోంచి ఆనందాశ్రువులు జల జలా రాలుతున్నాయి. మనసున నిండిన ఆనందంతో ఆమె గొంతు మూగబోయింది.

జానకీరామయ్యగారి పరిస్థితి కూడా అలాగే వుంది. ఎదురు చూడని దేవుడు ఎదుటికి వచ్చి అడగ ండానే వరమిస్తే మనసులో ఆనంద తరంగాలు గిసి పడుతుంటే ఎదురుగా నిలిచి వున్న ఆ దేవుడికి విధంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలో అర్థం కాక సున్నితమైన తన అర చేతులను అతడి పాదాలకి అన్ని కళ్ళకి అద్దుకుంది మహేశ్వరి.

పాదాల మీద నీటి చుక్కలు పడడంతో ఉలిక్కి పడ్డాడు జయరాం. పచ్చని పసుపు బట్టలతో వంగి కాళ్ళకి పాదాభివందనం చేస్తున్న మహేశ్వరిని ఆప్యాయంగా పైకి లేపాడు జయరామ్.

తల మీద అక్కడక్కడా నిలిచి పోయిన తలంబ్రాలు, నుదుట ఎర్రని తిలకం, బుగ్గన కాటుక చుక్క, మెడలో పచ్చని పసుపు తాడు, పాదాలకి పారాణి, అన్నింటికీ మించి మహేశ్వరి ముఖంలో వెల్లి విరుస్తున్న సంతోషరేఖల్ని చూశాక జయరామ్ మనసు తృప్తి నిండిపోయింది

తల వంచుకుని నిల్చున్న మహేశ్వరి చుబుకాన్ని వ్రేలితో నెమ్మదిగా పైకి ఎత్తాడు జయరామ్.

విశాలమైన ఆమె కాటుక కళ్ళల్లోంచి ముత్యాల్లా జారుతున్న ఆనందాశ్రువులని తృప్తి నిండిన మనసుతో కనురెప్ప వేయకుండా చూస్తుండిపోయాడు జయరామ్. □

ఇ'వేమన'పద్యాలు



ఎతిగి చేయుపూజ లెన్నడు చెడిపోదు
మొదటి పట్టు నెపుడు వదల రాదు
మొదలు చెడిన పూజ మొనబట్టి నిలుచునా
విశ్వదాభిరామ వినురవేమ.